కాంగ్రెస్ మాటలు నమ్మితే గోస పడుతం


ధర్మారం : కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి రూరల్, మే 1: ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలు నమ్మితే రాబోయే రోజుల్లో అరి గోస పడాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలం లోని హన్మంతునిపేట, భోజన్నపేట, రాంపల్లి, గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున బుధవారం ఎన్ని కల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఉపాధి హామీ కూలీలు, ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులు చేస్తున్న వారందరికి ఆయా గ్రామాల్లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కులక్ష్మణ్, మండల కన్వీనర్ మేకల లక్ష్మణ్ యాదవ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మేకల కుమార్ యాదవ్, నాయకులు తీగల ధర్మ పురి, కొయ్యెడ విక్రమ్‌గౌడ్, ఆవుల కిషన్, తీగల సదయ్య, బాలసాని ఈశ్వర్, భయ్య కొమురయ్య యాదవ్, కల్వల తిరుపతి, మోహన్, శేఖర్, ప్రవీణ్ కాల్వ కొమురయ్య, కిట్టుయాదవ్, అంజయ్య, రవీందర్ రెడ్డి, నరేశ్, సతీశ్, నారాయణ, నర్ర రాజయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

సుల్తానాబాద్ రూరల్, మే 1: రామునిపల్లి, మంచరామిలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజర్టీతో గెలిపించాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, మే 1 : కుమ్మరికుంట వార సంత, ఉపాధి హామీ పని ప్రదేశాల్లో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జిల్లా గ్రంథాల యాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కరప త్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటేసి ఈశ్వర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, ఆర్‌బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, నాయకులు కామ రాజు, కుం ట రాజేశ్వర్‌రెడ్డి, కొత్త శ్రీధర్, దొంత తేజ, కొప్పుల శ్రీధర్, ప్రభుదాసు, నల్లతీగల సతీశ్, కొప్పుల అజిత్, నాడెం లింగయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,మే1: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్ ఎస్ నాయకులు గ్రామాల్లో ప్రచారం చేశారు. బొమ్మారెడ్డిపల్లిలో నాయకులు పాక వెంకటేశం, బొడ్డు రాములు, ఐత వెంకట స్వామి, దేవి నళినీ కాంత్, పానుగంటి కిషన్ గడపగడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓట్లు వేసి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్, మే 1: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో బీఆ ర్ఎస్ నాయకులు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వ హించారు. ఆయా గ్రామాల్లో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు శిలారపు మల్లయ్య, నిదానపురం దేవయ్య, ఆయా గ్రామాల అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి...

కోల్‌సిటీ, మే 1: రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీం దర్ ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

కొప్పులను గెలిపించాలి

జ్యోతినగర్, మే 1: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆ ర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించా లని బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఎల్ వీరాలాల్ చౌహాన్ ప్రచారం చేశారు.

ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోవాలి

జూలపల్లి, మే 1 : క్రీడాకారులు ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోడానికి ప్రణాళికాబద్ధం గా ముందుకు సాగాలని ఎస్ఐ శ్రీధర్ సూచించారు. జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సాయంత్రం వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. చదువును విస్మరించకుండా ఆటలపై దృష్టిపెట్టాలన్నారు. సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. లక్ష్య సాధన కు శ్రమించాలని చెప్పారు. అవస రమైన క్రీడా సామాగ్రి అందజేసి ప్రోత్స హిస్తానని ప్రకటించారు. ఇక్కడ కోచ్ బొమ్మనవేని సతీశ్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు భూసారపు రవీందర్‌గౌడ్, కొమ్మ సతీశ్, మహ్మద్ ఖాజా, చేపూరి మహేశ్, ఆవుల రాజు, మారం ఐలయ్య, విలాసాగరపు మహేందర్, సమదుల్లా పాల్గొన్నారు.

నంది మేడారంలో

ధర్మారం, మే1: నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి వాలీబాల్ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వాలీబాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ, పీడీ తమ్మనవేణి రాజయ్య ప్రారం భించారు. కార్యక్రమంలో సీనియర్ నేషన ల్ వాలీబాల్ క్రీడాకారుడు, కోచ్ మ్యా కల కోమల్ ఈ కార్యక్రమంలో పీఈటీ తమ్మన వేణి కుమార్,వాలీబాల్ క్రీడా కారులు ఎండీ బషీరుద్దీన్, సాన శ్రీనివాస్, మిట్ట భరత్, తాళ్ల రమేశ్, కునారపు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూపీఎస్ మైదానంలో..

యైటింక్లయిన్‌కాలనీ, మే 1 : అబ్దుల్ కలామ్ క్రీడా మైదానంలో సింగరేణి డబ్ల్యూ పీఎస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిభిరాన్ని ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ప్రారం భించారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం వెంకటేశ్వర్ రావు, డీజీఎం (ప) జీ, రాజేం ద్రప్రసాద్, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగు రు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి రాంరెడ్డి, క్రీడల కార్యదర్శి వేణుగోపాల్, కోఆర్డినేటర్ దేవా రెడ్డి, రవి పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

గోదావరిఖని, మే 1: మేడేను పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. స్థానిక టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. టీబీజీకే ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి జెండావిష్కరణ చేశారు. కార్య క్రమంలో నూనె కొంరయ్య, మాదాసి రాంమ్మూర్తి, పర్లపల్లి రవి, జావిద్ పాషా, వెంకటేశ్, చెల్పూరి సతీశ్, పొలాడి శ్రీనివాస్, సాయి, మహేందర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్, సురేందర్, వెంకట్‌రెడ్డి, మురళి, కళాధర్, అభిషేక్, వెంకటస్వామి, కిరణ్ తదితరులు న్నారు. అలాగే వివిధ సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిపారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

స్థానిక కల్యాణ్‌నగర్‌లో విఘ్నేశ్వర లోడింగ్ అన్ లోడింగ్ రిక్షా ట్రాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, హాజరై జెండా ఎగురవేశారు.

గనులపై రెపరెపలాడిన ఎర్రజెండాలు

యైటింక్లయిన్‌కాలనీ, మే 1 : సింగరేణి ఆర్జీ–2 ఏరియాలో మేడే వేడుకలను కార్మికులు, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వ హించారు. టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం వద్ద సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ జెండా ఎగురు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ధరణి మల్లే శ్వర్‌రావు, బేతి చంద్రయ్య,ముస్కుల అనిల్ రెడ్డి, కస్తూరి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డివిజన్‌లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించింది.

ఎన్టీపీసీ, రామగుండం పట్టణాల్లో

జ్యోతినగర్, మే 1: మేడేను పురస్కరించుకొని ఎన్టీపీసీలో వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఎగుర వేశారు. కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎన్టీపీసీ ప్లాంటులో మేడే పార్కులో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్ పాండు ఎన్టీపీసీ పతకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ ఎన్టీపీసీ ఆప రేషన్ అండ్ మెయింటెనెన్స్ జీఎం అలోక్‌కుమార్ త్రిపాఠితో పాటు ఇతర విభాగాల జీఎంలు, ఎన్టీపీసీ ఎన్‌టీపీ మెంబర్ బాబర్ సలీంపాషా, యూనియన్ల ప్రతినిధులు ఉన్నారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో

రామగిరి, మే 1: మేడేను పురస్కరించుకొని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ–1 ఎస్ అండ్ పీసీ ఆవరణలో ఎర్ర జెండాను ఎగువేశారు. కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ యూనియన్ నాయకులు ఇసంపల్లి రమేశ్‌బొట్ల శివ శంకర్, పొన్నం సదయ్య, దేవరకొండ తిరపతి, కొత్తపల్లి సదానందం, కిరణ్, రామయ్య, ఓదెలు, మామిడిపల్లి శ్రీనివాస్, రాజు గౌడ్, తిరుపతి, యాకుబ్, సుధాకర్, గణపతి తదితరులున్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, మే 1 :జూలపల్లి, పెద్దాపూర్, అబ్బాపూర్ గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో 'మే' డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూలపల్లికి చెందిన హమాలీ కార్మికుడు పిట్టల రాజయ్య కూతురు శ్వేత పదో తరగతి వార్షిక పరీక్షలో 10 జీపీఏ గ్రేడ్ సాధించగా, జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య శాలువా కప్పి, నగదు బహుమతి అందజేసి అభినం దించారు. ఇక్కడ నాయకులు పొట్టాల మల్లేశం, కొప్పుల మహేశ్, పాటకుల అనిల్, మేర్గు రమేశ్, తీగల అశోక్‌గౌడ్, చుక్క మల్లేశం, కొండ మల్లేశం పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, మే 1: గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవా ఖానలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగును ఏఐటీయూసీ నాయ కులు సన్మానించారు. ఆర్ఎఫ్‌సీఎల్ గేట్ ఎదుట యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ కృష్ణ జెండాను ఎగురవేశారు.

ముత్తారం, మే 1: మండలంలోని 14 పంచాయతీల్లో కార్మికులు జెండా ఎగురవేశారు. ఇక్కడ దుబాసి శ్రీనివాస్, కళ్యాణపు రాజు, కుమార్, రౌతు రాజు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్, మే 1: ఐతరాజ్‌పల్లితో పాటు పలు గ్రామాల్లో కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండాలు ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు.

కాల్వశ్రీరాంపూర్,మే1 : మేడే వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో హమాలీ, పంచాయతీ కార్మికులు ఎర్రజెండా లు ఎగరవేశారు. పలు గ్రామాల్లో జరిగిన మేడే వేడుకల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, కార్మిక సంఘాల నాయకులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మంథని, మే 1: మే డే వేడుకలను మంథని పట్టణంలోని కార్మికులు ఘనంగా నిర్వహించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ కార్యాలయం నుంచి మొదలుకొని మంథనిలోని పుర వీధులుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌక్‌లో జెండా ఎగుర వేశారు.

పెద్దపల్లి టౌన్, మే 1: బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాల యంలో ఎదుట, జెండా చౌరస్తాలో కార్మిక జెండా ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నాయకత్వం లో జిల్లా కేంద్రంలోని పలు చోట్ల సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి నాయకత్వంలో పలు కార్యాలయాల్లో మేడే జెండాలు ఆవిష్కరించారు.

ధర్మారం,మే1: ధర్మారంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు పలు గ్రామాల్లో కార్మిక జెండాను హమాలీ సంఘం అధ్యక్షుడే మేడవేని రాయలింగు ఆవిష్కరించారు.

బాధితుడికి పరామర్శ

రామగిరి, మే 1: కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన బేగంపేట మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ గౌడ్‌ను బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఓరిగంటి రమణారావు పరామర్శించారు. దాడి ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అధికారం రాగానే మంత్రి శ్రీధర్‌బాబు అనుచరులు బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు శెంకేసి రవీందర్, కాపురబోయిన భాస్కర్, శ్రీనివాస రెడ్డి, రాచకొండ లక్ష్మణ్, గాజుల ప్రసాద్, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

ఆర్జీ-3లో 93 శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి, మే 1: సింగరేణి ఆర్జీ–3 ఏరియాలో గడిచిన ఏప్రిల్ మాసంలో 93 శాతం, ఏపీఎ ఏరియాలో 48 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం ఎన్.సుధాకర్ రావు వెల్లడించారు. బుధ వారం ఆయన మాట్లాడారు. ఏప్రిల్‌లో ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశిం చిన 5.38 లక్షల టన్నులకు గానూ 5.03 లక్షల టన్నుల బొగ్గు వెలికితీసి 93 శాతం ఉత్పత్తితో పాటు 100 శాతం మట్టి తీయ డం, 7.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింద న్నారు. అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో ఏప్రిల్ నెలకు నిర్దేశించిన 1.68 లక్షల టన్నులకు గానూ 0.80 లక్షల టన్నులు వెలికితీసి 48 శాతంతో పాటు 0.57 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన

సుల్తానాబాద్ రూరల్, మే 1: కాట్నపల్లిలో ఉపాధిహామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న బుధవారం అవగాహన కల్పిం చారు. మహిళా సంరక్షణ, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన నంబర్లు, బాల్య వివాహ నియంత్రణ, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పోక్సో చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, కూలీలు, తదితరులు ఉన్నారు.

ముగిసిన ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, మే 1 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వ హించిన ఉద్యోగ ప్రక్రియలో 17 బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ ప్లేస్ మెం ట్ డ్రైవ్‌లో 224 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థు లకు ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్సిస్టిట్యూషన్స్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కళాశాలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ఇంజినీరిం గ్‌లో చేర్పిస్తున్నారని, వారు మాపై ఉంచిన నమ్మకానికి బహుమతిగా విద్యార్థులకు నాణ్య మైన విద్యనందించి, ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తుల్లో మరింత ఉన్నతస్థాయికి ఎదగి, చదివిన కళాశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, రాజి రెడ్డి, స్వాతి, ప్రభాకర్, రామ్మోహన్, చొప్పరి వంశీ, చందర్, నరేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే సుభిక్ష పరిపాలన

మాట్లాడుతున్న ఎంపీపీ రాచకొండ లక్ష్మి

కమాన్‌పూర్, మే 1: రాష్ట్రం ఏర్పాట య్యాక కేసీఆర్ సీఎంగా పరిపాలించిన పదేండ్ల కాలం సుభిక్షంగా ఉందని ఎంపీపీ రాచకొండ లక్ష్మి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆమె మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలతోపాటు అనేక హామీలు ఇచ్చిం దని వాటిని అమలు చేయకుండా దాటవేసే ధోరణిని అవలంభిస్తుందని విమర్శించారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావే శంలో మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్య క్షులు బొమ్మగాని అనిల్‌గౌడ్, మహిళా అధ్య క్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ సర్పంచ్‌లు నీలం సరిత, తాటికొండ శంకర్ కొండ వెంక టేశ్, ఆకుల గట్టయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు సాయికు మార్, బొల్లపల్లి శంకర్ గౌడ్, తోట వీరయ్య, సుధాకర్, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, రంమ్మూర్తి, పవన్ తదిత రులున్నారు.

టేక్మెట ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నర్సయ్య మృతి

- 41ఏళ్ల సుదీర్ఘ అజ్ఞాతవాసం
- నర్సయ్యది జయ్యారం గ్రామమే

పాలకుర్తి, మే1: జయ్యారం గ్రామవాసి, 41 ఏళ్లపాటు సుదీర్ఘ అజ్ఞాతవాసం చేసిన చీమల నర్సయ్య, అలియాస్ జోగన్న (66) మంగళవారం చత్తీస్‌ఘడ్ జిల్లా టేక్మెటలో జరి గిన ఎన్‌కౌంట్‌లో మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామా నికి చెందిన నర్సయ్య ఇదే గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ పొన్నం రామలింగ్ హత్యలో నిందితుడిగా ముద్రపడ్డాడు. 1983లో అజ్ఞా తంలోకి వెళ్లాడు. సుదీర్ఘకాలం గడ్చిరౌలి, బండార, బాల్‌ఘట్ డివిజన్‌లో ఏటేపల్లి దళ సభ్యుడి నుంచి దళకమాండ్‌గా ఎదిగాడు. గడ్చిరౌలి దండకారణ్యంలో మాడ్యగోండు జాతి ప్రజలతో కలిసి పీడిత ప్రజల కోసం పోరాడాడు. అక్కడే మాడ్యగోండు జాతికి చెందిన మహిళా మావోయిస్టును వివాహం చేసుకున్నాడు.

నర్సయ్యకు తల్లి, అక్క మాత్రమే ఉన్నారు

చీమలనర్సయ్య అలియాస్ జోగన్నకు తల్లి చీమల భీమరాజు, అక్క రాజమ్మ ఉన్నారు. అయితే ఎనిమిదేండ్ల క్రితం తల్లి మృతిచెం దగా, అక్కడ అంతర్గాం మండలం అకేనప ల్లిలో ఉంటున్నది. నర్సయ్యకు జయ్యారంలో శిథిలమైన పూరి గుడిసె మాత్రమే ఉంది. పోలీసులు నర్సయ్యపై రూ.5లక్షల రివార్డు ప్రకటించారు. నర్సయ్య తల్లి బతికున్న టైం లో అతన్ని జనజీవన స్రవంతిలో కలిసిపోవా లని పోలీసులు చాలాసార్లు పిలుపునిచ్చినా రాలేదు. తాను నమ్మిన సిద్ధాంతం కోసమే పనిచేస్తూ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు.

బయ్యపు దేవేందర్ రెడ్డి స్ఫూర్తితో..

పెద్దపల్లి డివిజన్ ప్రాంతంలోని పీడిత ప్రజల కోసం 1975 నుంచి 1983 మధ్య పాలకుర్తి మండలం రాణాపూర్‌కు చెందిన బయ్యపు దేవేందర్‌రెడ్డి ఉద్యమించాడు. దేవేందర్‌రెడ్డి పిలుపుతోపాటు, జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తితో పెద్దపల్లి, రామ గుండం, పాలకుర్తి, అంతర్గాం, కమాన్‌పూర్ తదితర మండలాలల నుంచి వందల సంఖ్యలో యువకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశవ్యాప్తంగా అగ్రనాయకులుగా ఎదిగారు. ఉద్యమకారుడు నర్సయ్య, అతని భార్య సైతం ఇద్దరూ ఒకే ఎన్‌కౌంటర్‌లో మృతిచెం దడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

ఎన్నికల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలి

పెద్దపల్లి, మే1: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్య ర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో పక్కాగా నమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీల కుడు సమీర్ నైరంతర్యా సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో మొదటి దశ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ ఉంటుందన్నారు. తదుపరి రెండు సమావేశాలు ఈ నెల 6, 11 తేదీలలో నిర్వహిస్తామని తెలిపారు. ఎన్ని కల ఖర్చులు వివరాల పరిశీలన కార్యక్రమానికి పెద్ద పల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులకు గానూ 29 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, సమావేశానికి హాజరుకాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుం దని, తదుపరి సమావేశాలకు తప్పనిసరిగా అభ్య ర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు

- రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పెద్దపల్లి, మే1: లోక్ సభ ఎన్నికలను పారదర్శకం గా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పు ల పంపిణీ, తదితర అంశాలపై ఎన్నికల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికల నిర్వహ ణ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి పార్లమెంట్ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అద నపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ పాల్గొ న్నారు. వీసీలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని తెలిపారు. వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 6400 ఓటరు గుర్తింపు కార్డులు మరో 5 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరిత గతిన పంపిణీ చేస్తామన్నారు. 1000 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పా టు చేశామని, హోమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పా టు చేశామన్నారు. మంథని ఆర్డీవో హనుమా నాయ క్, డీపీవో ఆశాలత , ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో కాంట్రాక్ట్ ఉద్యోగిపై విచారణ

'నమస్తే' ఎఫెక్ట్..

ఫర్టిలైజర్‌సి